Gautamīgranthālayamu

Rājamaṇḍri, 1922

Record no. 592

Bibliographic Record Target

గౌతమీగ్రంథాలయము.- రాజమండ్రి : శ్రీ విద్యానిలయముద్రాక్షరశాల, 1922.

48 p. ;16 cm.

Record no. 592

Gautamīgranthālayamu.- Rājamaṇḍri : Śrī Vidyānilayamudrākṣaraśāla, 1922.

48 p. ;16 cm.

Record no. 592

శ్రీ

గౌతమీగ్రంథాలయము.

(శ్రీసర్వజన వసురాయ గ్రంథాలయ సమ్మేళనము.)

24-1-1920 సం॥రం తేదీని సమావేశమైన సాధారణసంఘ

సభయందు ఆమోదింపఁబడిన

౧౯౧౯ దవ సంవత్సర కార్యనివేదిక

రాజమహేంద్రవరము.

—* కార్యనిర్వాహకులు. *—

శ్రీసర్వజనపుస్తకభాండాగారము.

అధ్యక్షుడు

మ.రా.శ్రీ గంటి లక్ష్మన్నగారు, హైకోర్టువకీలు.

ఉపాధ్యక్షుడు

,, గజవిల్లి రామచంద్రరావుగారు, ఎం. ఏ.
ఉపాధ్యాయులు.

కార్యదర్శి

,, పాలగుమ్మి సాంబమూర్తిగారు,
బి. యే., యల్. టి., ఉపాధ్యాయులు.

సహాయకార్యదర్శి

,, బోడపాటి సత్యనారాయణగారు

శ్రీవసురాయపుస్తకభాండాగారము.

అధ్యక్షుడు

మ.రా.శ్రీ దివాన్ బహదూర్ చింతపు వేంకటచలంపంతులు
గారు, బి.యే.,బి.యల్., హైకోర్టువకీలు, పబ్లికుప్రాసిక్యూటరు.

ఉపాధ్యక్షులు

,, రావుబహద్దరు కం. వీరేశలింగంపంతులుగారు.

,, సోమిన కామేశ్వరరావుగారు, బి. యే., బి. యల్.

సంయుక్తకార్యదర్శులు

,, గంటి ఓం వేంకట్రామయ్యగారు, బి. యే., వకీలు

,, చోరగుడి వేంకటకృష్ణారావుగారు, బి.ఏ.బి.ఎల్.

,, ఇనటూరి వీరేశ్వరరావుగారు, బి. యే. యల్. టి.

1919 సంవత్సర కార్యనివేదిక.

1919 సం॥రం సెప్టెంబరు 17, 18 తేదీలను సర్వజన, వసురాయ పుస్తకభాండాగారముల సాధారణసంఘసభ్యులచే నేర్పరుపఁబడి, 1919 సం॥ అక్టోబరు 18 తేదీని సర్వజన పుస్తకభాండాగారముయొక్క సాధారణసంఘసభ్యులచే నియమింపఁబడిన సమ్మేళనసంఘము వారు క్రిందటి సంవత్సర వృత్తాంతములు ప్రచురించినది మొదలుకొని రెండుభాండాగారములు నిర్వహించిన కార్యములయొక్క వృత్తాంతము నీక్రింద నివేదించుచున్నారు.

ప్రప్రథమమున నీరెండుభాండాగారములయొక్క పూర్వచరిత్రను గుఱించి కొంత తెలిసికొనుట మంచిది.

సర్వజన, వసురాయపుస్తకభాండాగారములు క్రమముగ 1900, 1910 సం॥ లలో స్థాపింపబడినవి. శ్రీసర్వజన పుస్తకభాండాగారము మ.రా.శ్రీ. నాళం కృష్ణారావుగారిచే స్థాపింపఁబడెను. మొట్టమొదట నది యాంధ్రవిద్వాంసులు కీ॥ శే॥ శ్రీయుత కందుకూరి వీరేశలింగముపంతులు గారి పేర (వీరేశలింగపుస్తకభాండాగార) మను నామమున వ్యవహరింపఁబడుచుండెడిది. అది యట్లు 15 సంవత్సరములవఱకు నుండి 1915 సం॥రములో సర్వజనపుస్తకభాండాగార మని పేరు మార్చఁబడినది. వసురాయపుస్తకభాండాగారము 1910 సం॥రములో మహాకవులగు బ్రహ్మశ్రీ వడ్డాది సుబ్బరాయ

గారి గౌరవార్థము మ.రా.శ్రీ. అద్దంకి సత్యనారాయణశర్మ గారిచే స్థాపింపఁబడినది. 1913 సం॥రములో "శారదానిలయ" మను నొక పుస్తకభాండాగారము దానితో కలుపఁబడినది. సర్వజనపుస్తకభాండాగారము పట్టణములోని వైశ్యశిఖామణులయొక్క యౌదార్యము చేతను, కార్యోత్సాహముచేతను వృద్ధిచెందినది. ఈసందర్భమున మ.రా.శ్రీ. నాళము కృష్ణారావుగారును, నాళము ఆ॥ వేంకటరత్నముగారును, కీర్తిశేషులగు మ. రా. శ్రీ. నాళము జగ్గారావుగారును, మ. రా. శ్రీ. నాళము పట్టాభిరామారావుగారును, మ రా. శ్రీ.. కోరుకొండ లింగమూర్తిగారును ముఖ్యముగా సంస్తవనీయులు. వనురాయపుస్తకభాండాగారము మ.రా.శ్రీ. అద్దంకి సత్యనారాయణశర్మగారియొక్కయు, కీర్తిశేషులగు మ.రా.శ్రీ బారు నరసింహారావుగారియొక్కయు, మ.రా శ్రీ చెరుకువాడ వేంకట్రామయ్య, చింతపాట వేంకటరమణయ్య, అడవి శంకరరావుగార్లయొక్కయు నిరంతరశ్రమువలన నభివృద్ధి గాంచినది. ఎవరియొక్క స్వార్థత్యాగముతో కూడిన కార్యపరత్వమున నేఁడిచ్చట మన మిందఱము సమావేశమగుట తటస్థించినదో యట్టి వీరికి గశమీగ్రంథాలయముపక్షమున వందనము కృతజ్ఞులముగా తెల్పెదము.

కాబట్టిచందాలవలనను విరాళములవలనను సర్వజనపుస్తకాగారమునకు సమకూరిన మొత్తము ఇంతవఱకు రు. 1149-13-10, వనురాయపుస్తకాగారమునకు సమకూడిన మొత్తము ఇంతవఱకు రు. 2449-9-9 లు.

క్రిందటిసంవత్సరవృత్తాంతము నివేదింపఁబడినది మొదలు రెండు భాండాగారముల యొక్కయు నాదాయవ్యయముల నీక్రిందపట్టిక కనుపఱచఁగలదు.

—* సర్వజనపుస్తకభాండాగారము. *—

జమ	రు అ పై	ఖర్చు	రు.అ.పై
1919 సం॥ జూలైచిరానిల్వ	8-5-8	జీతము, అద్దెలు	93-8-0
చందాలు	351-12-0	చిల్లరఖర్చులు	23-6-11
విరాళములు	54-1-6	పుస్తకములఖరీదు	29-2-9
గ్రంథనామావళిఅమ్మకం	31-8-0	వార్తాపత్రికలు	29-13-0
పుస్తకములఅమ్మకం	5-0-0	బాకీతీర్మానం	115-0-0
సేవింగ్సుబాంకివడ్డీ	0-8-8	అచ్చుపనులు	55-0-6
రు	441-3-10	బయిండింగు	20-9-6
		పోస్టేజీ	8-3-0
		నిల్వ	66-8-2
		రు	441-3-10

(సం) కోట దేవప్ప శెట్టి,
4—1—20.

—* శ్రీ వసురాయపుస్తకభాండాగారము. *—

ఆ 1919 సం॥రం ఫిబ్రివరి ది 4 మొదలు 1919 సం॥రం అక్టోబరు ది 31 వరకు ఆదాయవ్యయములు.

జమ	రు అ పై	ఖర్చు	రు అ పై
చందాలు	284-10-0	జీతములు	90-13-3
విరాళములు	71-0-0	టపాఖర్చులు	1-11-0
గతవత్సరముసిల్వ	4-8-4	పుస్తకములుకరీదు	81-4-0
	360-2-4	చిల్లరఖర్చులు	11-4-3
		అప్పుతీర్మానము	63-0-0
		అద్దె	66-0-0
		అచ్చుపనులు	4-14-0
		నిలవ	41-3-10
			360-2-4

(సం) కోట జీవప్ప శెట్టి
24—1—20

రెండు భాండాగారముల యొక్క లెక్కలును మ॥రా॥ శ్రీ కోట దేవప్ప శెట్టిగారిచే సరిచూడఁబడినవి. వారికి మాకృతజ్ఞతావందనములు.

ఈ సంవత్సరము మన భాండాగారములకు విరాళములను ప్రసాదించినవారి నీక్రింద పేర్కొనుచున్నాము.

	రు అ పై
నాళము కృష్ణారావుగారు	46-1-6
కె. లింగమూర్తిగారు.	2-0-0
బి. సత్యనారాయణగారు	1-0-0
డి. దామోదరరావుగారు	2-0-0
యమ్. సత్యనారాయణమూర్తిగారు	1-0-0
ఆర్. అప్పలస్వామిగారు	2-0-0

శ్రీ సర్వజన, వసురాయ గ్రంథ భాండాగారములకు సగటున దినమునకు వరుసనుగా 20, 30 పాఠకులు వచ్చుచున్నారు.

సమ్మేళన కాలమునకు రెండు భాండాగారములకు నున్న విలువ నీక్రిందిజాబితా తెలుపఁగలదు.

సర్వజనపుస్తకభాండాగారము.		వసురాయపుస్తకభాండాగారము.	
(1) పుస్తకములు	రు 7500	పుస్తకములు	రు. 3000
(2) సామాను	1000	సామాను	500
(3) స్థలము	4000		
(4) మానవసేవాప్రచురములు	500		రు. 3500
	రు 13000		
అప్పు	రు 150		

ఈ భాండాగారములను దయాపూర్వకముగా దర్శించి మా యుద్యమమును ప్రోత్సాహపఱచిన వారిలో గొప్పవా రీదిగువ నుదాహరింపఁబడుచున్నారు.

సర్వజనపుస్తక భాండాగారము.

మ॥ రా॥ రా॥ శ్రీ॥

దివాన్ బహదూరు కె. కృష్ణస్వామిరావుగారు.
కె. హనుమంతరావుగారు యం. యే. బి. యల్.
జి. ప్రిథాన్‌గారు యం. ఏ. యల్. టి.
గౌరవ॥ కె. వెంకటప్పయ్యగారు బి. ఏ. బి. యల్.
యస్. శ్రీనివాసఅయ్యంగార్ బి. ఏ. బి. యల్.
పానుగంటి రామారాయనింగారు. యం. ఏ
దివాన్ బహదూర్ ము. ఆదినారాయణయ్యగారు.
కె. వి. లక్ష్మణరావుగారు యం. ఏ.
గురుజాడ అప్పారావుగారు బి. యే. యఫ్. యం. యు.
గౌరవ॥ రాజా శొ. రా. వేం. కృష్ణారావు
బహద్దరుగారు బి. ఏ.
సి. రాన్సఫోర్డుగారు యం. ఏ.
కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు.
ఏ. హార్టుగారు

—* వసురాయపుస్తక భాండాగారము. *—

కా. బ్రహ్మయ్యశాస్త్రిగారు
రా. సుబ్బారావుపంతులుగారు

మ॥ రా॥ రా॥ శ్రీ॥

దివాన్ బహద్దర్ వారణాసి సుబ్రహ్మణ్యంగారు
బి. ఏ. బి. యల్.

పిఠాపురం రాజాగారు
కోడి రామమూర్తినాయుడుగారు
గిడుగు రామమూర్తిపంతులుగారు బి. ఏ.
వల్లూరి సూర్యనారాయణరావుపంతులుగారు
బి. యే. బి. ఇల్. యల్. టి.
రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరుగారు
రాజా వ్యాడేవు విశ్వసుందరరావు బహద్దరుగారు

పురాతనకాలమునుండియు నుపయుక్తములైన నూతనోద్యమముల కన్నిటికిని స్థానమైన రాజమహేంద్రిపట్టణము గ్రంథాలయోద్యమమునకైనను మిప్పుడు ప్రధానస్థాన మలంకరించియున్న దని మనము మిక్కిలి గర్వింపవలసి యున్నది. సర్వజనవసురాయపుస్తకభాండాగారములు రెండును నాంధ్రదేశమందలి ప్రశస్తపుస్తకభాండాగారములలో నగ్రగణ్యములనుట నిస్సందేహము. 1917 సం॥ జూలై 27 తేదీని సర్వజనపుస్తకభాండాగారము పురమందిరమునుండి విడివడి మొదలుకొని రెండుభాండాగారములు నొకదానిప్రక్క నొకటి యున్నవి. శాశ్వతవృద్ధి ననుసరించి యీరెండుభాండాగారములను నొకపెద్ద గ్రంథాలయముగా సమ్మేళనమై యాంధ్రదేశ

మునకు ప్రధానగ్రంథాలయముగా వలెనని యుద్యమాభిలాషు
లగు మహాశయులనేకులు వమ్ముకలురీతుల తొందరపెట్టుచు
వచ్చిరి. సమ్మేళనసభ్య 1917 సం॥రమునందే ప్రారంభమ
య్యెను. కాని యది యీరీతిని నెరవేరుటకు మాత్రము పూర్తిగా
రెండు సంవత్సరములు పట్టినది.

సమ్మేళనమునకు సాహాయ్యముగా తగిన సలహాలనిచ్చిన
మ.రా. శ్రీ. గంటి లక్ష్మన్న బి.యే.బి.యల్., దివాన్ బహా
దూరు ఉతిర్పు వేంకటాచలము పంతులు బి.ఏ. బి.యల్.,
సోలస బాపనయ్య, బి.ఏ. బి.యల్. గార్లిన దక్షులనమిక్కిలి వంద
నీయులు. సమ్మేళన గ్రంథాలయమున కిప్పుడు 11499
గ్రంథములు కలవు. ముఖ్యమైన గ్రంథములలో
Sacred Books of the Eeast Volumes (శాస్త్ర ప్రతులు)
Encyclopaedia Britannica; Historians' History of the World,..............ఉదాహరింపదగినవి. ఇప్పుడు
ఈ భాండాగారమునకు 341 చందాదారులు కలరు. నెలకు
రు 82 చందాలవలన వచ్చుచున్నవి. నెలకు రు 132-12-9 లు
వ్యయము చేయబడుచున్నది.

మొత్తముమీద నీభాండాగారమింతవఱకును
పట్టణములోని యువకులయొక్క పరిశ్రమవలనను
లోకోపకార పారీణులవలనను నీమాత్రపు వృద్ధి గాంచినదని
చెప్పవచ్చును. ప్రాచీనతనుబట్టియు, గ్రంథబాహుళ్యమును
బట్టియు, వ్యాప్తినిబట్టియు నీగౌతమీ పుస్తకభాండాగారము

చెన్నపురి రాజధాని కంటెకును కాకపోయినను నాంధ్రదేశము
నకైనను ప్రథమస్థానమలంకరించు భాండాగారమని చెప్పక
తప్పదు. గ్రంథాలయోద్యమము స్వప్నావస్థయందైనను
తెలియని పూర్వము స్థాపింపబడి మనఃపూర్వకమైన లోకోప
కారబుద్ధితో అననుభవశాలురైన యువజనులచే నభివృద్ధి
నొందింపబడిన యీ భాండాగారకార్యనిర్వాహకమున నేవేని
లోపములుండుట మాజనులు చెప్పనక్కఱలేదు. కాని పట్టణము
లోని ధనవంతులగు పౌరులనేకులు దీనియందు జాగ్రత్తగలయభి
రుచినిబట్టి యీ భాండాగారముయొక్క భవిష్యదుపయోగము
నకును, అభివృద్ధికిని సావకాశములింకను కలుగఁగలవు.

భాషాచారిత్రక సంబంధమైన పరిశోధనాదులకు వలయు
సదుపాయముల నిప్పటివలె చెన్నపురి తంజావూరులం
దుమాత్రమేగాక నాంధ్రదేశమునకు కేంద్రస్థానమైన రాజమ
హేంద్రవరమునందును లభసాధ్యములుగా నుండవలెనని కీ॥
శే॥ శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులువారి ముఖ్యోద్దేశమై
యుండెడిది. మా భాండాగారము మొదటనున్నట్లు జనబాహుళ్య
మునకు జ్ఞానబోధకముగా మాత్రముండుటయేగాక శ్రీపంతులు
వారి సంకల్పమును గూడ నెరవేర్చగలదని మాయాశయము. అం
దుకు మిత్తము విశేషధనమును నిరంతరాయమైన కార్యభార
మును నధికోత్సాహవంతులగు వేతన కార్యనిర్వాహకసమూ
హమును కావలసియున్నది. ఈ విషయమున ముందు ముందు

భాండాగార క్షేమాభిలాషులు మాకుతగిన సాహాయ్యమిత్తురని నమ్ముచున్నాము.

పరిసమాప్తిని విన్నవించున దేమనగా:—

ఇప్పుడు తలచూపి ప్రబలుచున్న యనేక సోదరోద్యమములలో ప్రాచీనమును నత్యంతోపయుక్తమునగు నీగ్రంథాలయోద్యమము మీయుత్సాహపూర్వక సాహాయ్యములపై నాధారపడియున్నది. చరిత్ర ప్రసిద్ధి వహించిన ప్రాచీనపట్టణము రాజమహేంద్రవరమున నుత్సాహవంతులగు కార్యశూరులకు లోపము రానేరదు. మీరు మాత్రము ప్రోత్సహించి దానికి దారిచూపవలసియున్నది. రాజమహేంద్రవరమెప్పుడు నాంధ్రభాషాప్రపంచమునకు కేంద్రస్థానముగ పరిగణింపబడుచున్నది. భాండాగారోద్యమమునకు సంబంధించినంతవరకు మనవలన నీప్రాచీనప్రసిద్ధికి లోటు రాకుండునట్లు గాపాడుట మనవిధియైయున్నది.

ఈసమ్మేళన భాండాగారమును ప్రస్తుతస్థితియందు క్రమపద్ధతిలోనుంచి నడిపింపగలిగిన యనేకులలో మ. రా. శ్రీ. కోరుకొండ లింగమూర్తి, రామాప్రగడ వేంకటరామయ్యగార్లకు మిక్కిలి కృతజ్ఞులమై వారికి మనఃపూర్వక వందనములర్పించుచు నింతటితో నీవృత్తాంతమును విరమించుచున్నాము.

బోడపాటి సత్యనారాయణ
ఉభయగ్రంథాలయ తాత్కాలిక కార్యదర్శి

శ్రీ.

గౌతమీగ్రంథాలయము.

హా॥ శ॥ ౧౮౬౦ సం॥వ ౨౧ వ ఆక్టుప్రకారము రిజస్టరు చేయఁబడినది.

(శ్రీ సర్వజన వసురాయ గ్రంథాలయ సమ్మేళనము.)

౨౯—౨౧ వ సంవత్సర కార్యనివేదిక.

(౨౪-౧-౨౦ మొదలుకొని ౩౦-౬-౧౯౨౧ వఱకు)

రాజమహేంద్రవరము.

స్థాపనము హూ. శ. ౧౮౦౦.

రాజపోషకులు.

(సమ్మేళనమునకుఁ బూర్వము జేరినవారు)

1. మ. రా. శ్రీ. శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరుగారు జమీందారుగారు; యేలూరు.
2. ,, శ్రీరాజా వ్యాడేవు విశ్వసుందరరావు బహద్దరుగారు జమీందారుగారు. వేగాయమ్మపేట.
3. ,, నాళం కృష్ణరావుగారు
4. ,, నాళం పట్టాభిరామారావుగారు
5. ,, అద్దంకి సత్యనారాయణశర్మగారు

(3–5) } రాజమండ్రి.

పోషకులు.

1. ,, కొత్త సూర్యనారాయణమూర్తిగారు యాదవోలు
2. ,, జూపూడి శేషగిరిరావుగారు, రాజమండ్రి.
3. ,, కొత్త బ్రహ్మన్నగారు, యాదవోలు.
4. ,, వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారు చెన్నపట్టణము.
5. ,, కీ॥ శే॥ నాళం సుబ్రహ్మణ్యంగారు, బరంపురము.
6. ,, వత్సవాయి రాయజగపతివర్మగారు, పెద్దాపురం.
7. ,, ఏలూరి సుదర్శనరావుగారు, రాజమండ్రి.
8. ,, పారుపల్లి వేంకటరామయ్యగారు, కాకినాడ.

గౌరవసభ్యులు.

1. బ్రహ్మశ్రీ కిల్లూరి వేంకటరామశాస్త్రిగారు, రాజమండ్రి.
2. ,, వడ్డాది సుబ్బారాయకవిగారు. ,,
3. ,, శతావధాని చళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు. కడియం.

కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షుఁడు.

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

ఉపాధ్యక్షులు.

మ. రా. శ్రీ. గజవిల్లి రామచంద్రరావుగారు. ఎం. ఏ. మ్యునిసిపలుచైర్మను.

,, సొలస బాపనయ్యగారు. బి. యే. బి యల్ వకీలు; మ్యునిసిపలు కవున్సిలరు.

కార్యదర్శులు.

,, భానరాజు వేంకటకృష్ణరావుగారు. బి. యే. బి. యల్, వకీలు.

,, అద్దంకి సత్యనారాయణశర్మగారు. [illegible]

,, నాళం కృష్ణరావుగారు. వర్తకులు.

ఇతరసభ్యులు.

దివానుబహదూర్

,, చిత్రపు వేంకటాచలంపంతులుగారు బి. యే. బి. యల్, గవర్నమెంటుప్లీడరు. పబ్లికుప్రాసిక్యూటరు.

,, పిన్నా అప్పారావుగారు. ఎం. ఏ. యల్. టి. రాజకీయకళాశాలా పదార్థవిజ్ఞానశాస్త్రపండితులు.

మ. రా. శ్రీ. వేమూరి విశ్వనాథశర్మగారు ఎం. ఏ; యల్. టి;
రాజకీయకళాశాలా రసాయనశాస్త్రపండితులు.

„ అడవి శంకరరావుగారు. బి. యే. యల్. టి.
వీరేశలింగోన్నతపాఠశాల సహోపాధ్యాయులు.

„ పాలగుమ్మి సాంబమూర్తిగారు. బి. యే. యల్. టి.
వీరేశలింగోన్నతపాఠశాల సహోపాధ్యాయులు.

„ కోరుకొండ లింగమూర్తిగారు. బి. యే. యల్. టి.
వీరేశలింగోన్నతపాఠశాల సహోపాధ్యాయులు

„ దేవత శ్రీరామమూర్తిగారు. బి. యే. ప్లీడరు.

„ మీర్ అక్బరల్లీసాహేబుగారు. బి. యే. బి. యల్.
వకీలు.

„ తంగేటి నారాయణస్వామిగారు, వర్తకులు.

„ మట్టే సుబ్బారావుగారు, వర్తకులు.

„ జూపూడి శేషగిరిరావుగారు.
బాంకరు, ఆనరరీ బెంచిమేజస్ట్రీటు.

„ సరస్వతుల సుబ్బయ్యశాస్త్రిగారు. బి. యే.
అడిషనలు సబార్డినేటు జడ్జి, రాజమహేంద్రవరము.

„ బండారు అప్పారావుగారు. బి. యే. యం. యల్.
వకీలు.

విన్నపము.

పరమపవిత్రమును, ఆంధ్రదేశభాగ్యోదయచిహ్నమును, ఆ భాగ్యోదయవ్యాప్తికి ముఖ్యసాధనమును, స్వరాజ్యసంపాదనమునకు వలయు విజ్ఞానమును, వెదజల్లునట్టి గ్రంథాలయోద్యమమునకుం బట్టుకొమ్మయనదగు మాగౌతమీగ్రంథాలయము యొక్క వార్షిక నివేదికము నీమహాసభకు సమర్పించు భాగ్యము గల్గినందుల కేమెంతయు ధన్యులము. ఇప్పటికి రెండుసంవత్సరములనుండి గ్రంథాలయ సాంవత్సరికోత్సవమును జరుప నిరంతరము ప్రయత్నములు సలుపుచుండినను అనివార్యము లయినయిక్కట్టుల కతన మేమట్టిభాగ్యమునకు నోచుకొనంజాలకపోతిమి. మాగ్రంథాలయసౌభాగ్యము నిరంతరము నపేక్షించు నాంధ్రలోకమునకును, ఉదారులగుమాపురవాసులకును, మే మింతవరకు నీగ్రంథాలయపురోభివృద్ధిచారిత్రమును ప్రకటింపంజాలనందుల కెంతయుం జింతిల్లుచున్నారము. అయినను దేశబాంధవు లగు మ. రా. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారీ సాంవత్సరికోత్సవమున నధ్యక్షపీఠము నలంకరించుటంజేసి గ్రంథాలయమునెడల శ్రీవారికి గల యాదరము వెల్లడియగుటయేగాక, కాలహరణముచే గలిగినలోపములు మఱుగుపడుచున్నవని మాయాశయము.

గ్రంథాలయచారిత్రసంగ్రహము.

ప్రాచీనచారిత్రప్రాశస్త్యముగల్గి, ఆంధ్రభారతీకృతికర్త యగునన్నయార్యుని కాలమునుండి నేటివరకు మహాకవుల కాకరమై, ఆంధ్రవాఙ్మయ ప్రపంచమునకుం గేంద్రస్థానమై విరాజిల్లుచున్నయీ రాజమహేంద్రవర మహానగరమున, మొట్టమొదట శ్రీయుత నాళం కృష్ణరాయ, అద్దంకి సత్యనారాయణశర్మ ప్రముఖులచే ౧౯౦౦ మొదలు ౧౯౧౮ వరకు వీరేశలింగభాండాగార మనుపేరుతో నుండిన శ్రీ సర్వజన, వసురాయ, పుస్తకభాండాగారము లనుప్రత్యేకనామములతోను, వెలయించబడిన గ్రంథాలయములు, దినదినప్రవర్ధమానములయి యుండుట యాంధ్రలోకమునకుం బ్రసిద్ధిజ్ఞాతమయిన విషయము. ఈ నగరమునం గల గ్రంథాలయము లన్నిటిని సమ్మేళనము గావించి, ఆంధ్రదేశమునకెల్ల నగ్రస్థానము వహింపంగల నొక కేంద్రమహాగ్రంథాలయము నిర్మింప, మాయూరియందు గల గ్రంథాలయోద్యమాభిమానులు కొందఱు నాకాంక్షంగొని ప్రయత్నములు సలుపసాగిరి. అట్టిసందర్భమున, మిక్కిలి దీక్షతోడను, ఉత్సాహముతోడను, ఎన్నివిఘ్నములు నాటిల్లినను సరకుగొనక, తమశక్తిసామర్థ్యములను పూర్ణముగ వినియోగించి సఫలీకృతులయిన మ॥రా॥శ్రీ॥ అడవి శంకరరావు, కోరుకొండ లింగమూర్తి, జోడపాటి సత్యనారాయణ, నాళం

కృష్ణరావు, చోరగుడి వేంకటకృష్ణరావు, వేమూరి విశ్వనాథశర్మగార్లును, కీర్తిశేషులయిన రామాప్రగడ వేంకట్రామయ్యగారును మిక్కిలి ప్రశంసార్హులు. వీరి గ్రంథాలయసమ్మేళనోద్యమము, శ్రీసర్వజన, వసురాయపుస్తకభాండాగారములకుమాత్రమే ౨౮ జనేవరి ౧౯౨౦ తేదీని సమ్మేళన మొనర్పంగలిగి, నేటి గౌతమీగ్రంథాలయాకృతిం దాల్చి, దినదినప్రవర్ధమానమగుచున్నది. సర్వజన, వసురాయపుస్తకభాండాగారములు సమ్మేళనమయి నూతనాకృతిం బొందిననాటంగోలె గ్రంథాలయము పెద్దదగుటచేతం గార్యనిర్వహణము దుర్భరమగుననెంచి యుభయగ్రంథాలయసాధారణసంఘసభ్యులు సమావేశమయి, శ్రీసర్వజన పుస్తకభాండాగార పక్షమున శ్రీయుత నాళం కృష్ణరావుగారిని, శ్రీవసురాయపుస్తకభాండాగారపక్షమున శ్రీయుత చింతపెంట వేంకటరమణయ్యగారిని, ఉభయగ్రంథాలయములయెడల సమానప్రేమాతిశయములు గల్గి, సమ్మేళనమునకై యుత్సాహముతో బాటుపడి పనిచేసినట్టి కీ॥ శే॥ రామాప్రగడ వేంకట్రామయ్యగారిని, ఈసంవత్సరమునకు కార్యదర్శులుగ నెన్నుకొనిరి.

ఆంధ్రదేశగ్రంథాలయములలోనికెల్ల నగ్రస్థానము నధిష్ఠింపంగలిగి నూతనోజ్జీవనముతో నాంధ్రభాషాసేవసేయుచున్న అట్టినమా గౌతమీగ్రంథాలయమునకు నూతనశక మారంభమయ్యెనని సంతోషించుసమయమున నాకస్మికముగ శ్రీ

రామాప్రగడ వేంకటరామయ్యగారు అకాలమరణపువాతఁబడి, గ్రంథాలయకార్యనిర్వాహకసంఘ కార్యమునను బహునైచి సహచరులను, బంధుమిత్రాదులను దుఃఖాబ్ధి ముంచివేసిరి. ఆ మహనీయుఁడు తనజీవితకాలమంతయు నీగ్రంథాలయాభివృద్ధికై వినియోగింప దీక్షవహించి యత్యుత్సాహముతోఁ బనిసేయ సమకట్టుఁ జేసి. యా నిస్వార్థత్యాగుని ఘోరమైన యకాలమరణము వలనఁ గలిగిన లోటునకు నీగ్రంథాలయమువారు చాలచింతిల్లుచున్నారు.

రామాప్రగడ వేంకటరామయ్యగారు మరణించుటచే వారి స్థానమునఁ గార్యదర్శిపదవికి శ్రీయుత భావరాజు వేంకటకృష్ణరావు బి. యే. బి.యల్ గారిని కార్యనిర్వాహక సంఘమువారెన్నుకొనిరి. వేంకటకృష్ణరావుగారు కార్యదర్శిత్వమును స్వీకరించిన కొలఁదిదినములకే శ్రీయుత చింతపెంట వేంకటరమణయ్యగారు కారణాంతరములచే నీపట్టణము వీడవలసివచ్చుటవలన వారు తమ కార్యదర్శిపదవికి రాజీనామా నొసంగిరి. అంతట వారిస్థానమున శ్రీవసురాయ పుస్తకభాండాగార స్థాపకులగు శ్రీయుత అడ్డంకి సత్యనారాయణ శర్మగారు కార్యదర్శిగ నియమింపఁబడిరి.

గ్రంథాలయ ప్రస్తుతస్థితి.

సమ్మేళనకాలమునకు సర్వజన, వసురాయపుస్తకభాండాగారములలో మొదటిది రిజిష్టరుకాబడి యుండుటచేతను, సమ్మేళనమయిన తరువాత, సర్వజనపుస్తకభాండాగార నామమును మార్పవలసివచ్చుటచేతను నిబంధనలు మరల నూతనముగ నేర్పఱచి యీగౌతమీగ్రంథాలయమును ౧౮౬౦ సం ౨౧వ ఆక్టుప్రకారము తిరిగి ౧౯౨౦ సంవత్సరమున రిజిష్టరుచేయుంచితిమి.

ప్రస్తుత మీభాండాగారము మూఁడువందల సభ్యులచేతను, ఇరువది తొమ్మండ్రు స్త్రీసభ్యులచేతను ౭౭౯౯ సంస్కృతాంధ్రగ్రంథములతోడను, ౩౩౯౦ ఆంగ్లాది పాశ్చాత్యభాషాగ్రంథములతోడను ౩౦౧ తాళపత్రగ్రంథములతోడను ౨౦ హిందీగ్రంథములతోడను ఆంధ్రాంగ్లేయ వార్తాపత్రికలచేతను, అలంకరింపఁబడి, అనుదినము నగటున ౭౫ చదువరుల నాకర్షించుచు ఆంధ్రదేశమునందలి గ్రంథాలయములలో మిన్నయని ప్రఖ్యాతిగాంచియున్నది.

ఇంతవఱకు నీపుస్తకభాండాగారముయొక్క యిరువది సంవత్సరముల చారిత్రమును సంగ్రహముగఁ దెలిపియుంటిమి. ఇకముందు ౨౧వ సంవత్సర చర్యను వివరించుచుంటిమి. ఈసంవత్సరము గ్రంథాలయము జయప్రదముగ కొనసాగుటయే గాక, గ్రంథాలయాభివృద్ధికిఁ దోడ్పడు విశేషకార్యము లెన్నియో నిర్వహింపబడినవని తెలుపుట కెంతయు సంతసించుచున్నారము.

ఈసంవత్సరము కావింపబడిన కార్యకలాపము.

(౧) భవననిర్మాణవిషయములు:—ఇంతవఱకు గ్రంథాలయమునకు స్వంతభవనము లేకపోవుట కొఱంతగానే యున్నది. అయినను భవననిర్మాణమునకై గోదావరీతీరమున మార్కండేయాలయము ప్రక్క విశాలమైననివేశనస్థల మిరువదికే రు ౨,౨౧౬లకు కొనబడినది. ఈమొత్తమునందు రు ౨౦౦లనుఉదారస్వభావులగు శ్రీయుత నాళం కృష్ణారావుగారొసంగియుండిరి. భవననిర్మాణవిషయమును గూర్చి యాలోచించుటకును, తగుశ్రద్ధతీసికొనుటకును కార్యనిర్వాహకసంఘము వారు ౧౯౨౦ ఫిబ్రవరినెలలో నొక యుపసంఘమును నియమించిరి. ఇట్టిస్థితిలో గోదావరీ పుష్కరయాత్రకువచ్చి మా గ్రంథాలయమును జూచుటకు దయచేసియుండిన యేలూరు పురవాస్తవ్యులగు మ. రా. శ్రీ. మోతేటి వీరభద్రరావుగారును, వారిసోదరులగు మ. రా. శ్రీ. రామచంద్రరావుగారును మాభవననిర్మాణప్రయత్నమును నామోదించి కీ॥ శే॥ నారితంపడి సుబ్బారావుగారిపేరిట నొకభవనమును గట్టుటకై రు ౪౦౦౦ల నిచ్చుటకు వాగ్దానము చేసియుండిరి. భవననిర్మాణసంఘమువారు కోరినకొన్నిషరతుల నంగీకరించుచు, గొన్నిమార్పులక్రిందటనే మాయంగీకారమును వారికి దెలిపితిమి. వారిప్రత్యుత్తరమునకై నిరీక్షించుచున్నాము. శీఘ్రముగనే వారు తమవాగ్దానమును చెల్లించి మమ్ము కృతకృత్యులం జేయుదురని తలంచుచున్నాము.

(౨) ఉపన్యాసములు; గ్రంథాలయపక్షమున సభలు:—గ్రంథాలయముయొక్క యుద్దేశములలో జ్ఞానబోధకములును, దేశోద్ధారకములును, భాషాభివృద్ధికరములునగు నుపన్యాసములను గ్రంథాలయమందిరమున నిప్పింపగలిగిన భాగ్యము మాకీసంవత్సరమున లభించినందుల కెంతయు సంతసించుచున్నారము. రాజమహేంద్రవరరాజకీయకళాశాలయందు దేశభాషాధ్యాపకులగు మ. రా. శ్రీ. చిలుకూరి నారాయణరావుపంతులు ఎం. ఏ. ఎల్. టీ. గారు మాగ్రంథాలయమునెడ నత్యంతాదరముం గలిగి ఆంధ్రభాషా, వాఙ్మయ సంబంధములయిన యుపన్యాసముల నిచ్చియుండిరి. ఆయుపన్యాసముల నీక్రిందిపట్టికయందు వివరించియుంటిమి. శ్రీనారాయణరావుపంతులుగారు తమ యుపన్యాసములను వారమున కొక్కటిచొప్పున, నొక్కొకవిషయమును గూర్చి యతివిపులముగను, మనోహరముగను చర్చించుచు, పండితులకేగాక పామరులకు సయితము సుబోధకముగం జేసియుండిరి.

ఉపన్యాసవిషయములు.	తేదీలు
౧. నన్నయభట్టా? రాజరాజా? భారతము రచించినది.	14-9-20
౨. ఆంధ్రశబ్దచింతామణి రచించినది నన్నయభట్టు కాదు.	21-9-20
3. భారతరచనయందు నారాయణభట్టు నెంతవఱకుం దోడ్పడెను?	28-9-20
౪. నన్నయభట్టు ఆంధ్రశబ్దచింతామణి రచింపనిచో భారతభాషాలక్షణ మెట్టిది?	5-10-20

౫. భారతమునందలి ఛందోవివరణము. 12-10-20

౬. భారత ఆంధ్రీకరణవిధానము. 19-10-20

౭. చాముండికావిలాసకృతిపరిశంస 26-10-20

౮. నన్నయభట్టు, గోపాలుని రామకవి మొదలగువిషయములు 2-11-20

సారస్వతసంబంధములయిన యీ యుపన్యాసముల నిప్పించు కాలముననే ఆంధ్రదేశప్రసిద్ధచరిత్రకారులగు శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుపంతులుగారిచే, ఆంధ్రదేశచరిత్రాత్మకమయిన మత, సాంఘిక పరిణామచారిత్రమును గూర్చి ప్రాచీనకాలమునుండియు యుగముల క్రింద విభజించి వారమున కొక్కటి చొప్పున నుపన్యాసముల నిప్పింపఁ బ్రయత్నములు గావించితిమి. శ్రీవారు మొదటియుపన్యాసమును మాత్రమే యొసంగఁజాలియుండిరి. తరువాత నుపన్యాసములను శ్రీపంతులుగారు తమ దేహస్థితియందు స్వస్థత లేమిచే నొసంగఁజాలరైరి.

ఇట్లు గ్రంథాలయపక్షమున నుపన్యాసము లొసంగి గ్రంథాలయమునకు మహోపకారమొనర్చిన శ్రీయుత చిలుకూరి నారాయణరావు పంతులుగారికిని, శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుపంతులుగారికిని మా కృతజ్ఞతాభివందనములు దెలుపుచున్నారము

ఇతరసభలు.

ఈయుపన్యాసములుగాక కీర్తిశేషులయిన బ్ర॥ శ్రీ॥ శతావధాని దివాకర్ల తిరుపతిశాస్త్రిగారి మరణముచే నాంధ్ర

కవితాలోకమునకు వాటిల్లిన తీరనిలోపమునకై వగచుచు నీ గ్రంథాలయమువారు ది౧౬-౧౨-౧౯౨౦ తేదీని శ్రీచింతామణీ నాటకశాలయందు, తమకుగలిగిన విషాదమును దెలుపుచు నొకమహాసభను గావించిరి. నాటిసభకు, పౌరమహాజనులందఱు విచ్చేసిరి. మ॥రా॥శ్రీ వడ్డాది సుబ్బారాయకవిగారు నాఁడగ్రాసనాధిపత్యమును వహించి సభను జయప్రదముగఁ గొనసాగించి యుండిరి. ఆనాటి సభలో కీర్తిశేషులయిన తిరుపతిశాస్త్రిగారితో నవినాభావసంబంధముగల్గిన బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారును, ఇతరకవులును పండితులును అనేకమంది శ్రీవారియకాలమరణమును గూర్చి చాలవఱకుఁ బ్రసంగించియుండిరి. సభానంతరము తిరుపతిశాస్త్రిగారి ఛాయాపటము నొకదానిని గ్రంథాలయమందిరమున నుంచుటకు పురజనులు తీర్మానించిరి. ఆతీర్మానము నుపాన దించుచు శ్రీయుత డాక్టరు సుబ్రహ్మణ్యముగారు తాము రు ౨౫/-లు విరాళము నొసంగుచున్నామని తెలియజేసిరి. తిరుపతిశాస్త్రిగారి ఛాయాపటమును త్వరలోఁ దెప్పించి, గ్రంథాలయభవనము నలంకరింపఁజేయుటకుఁ బ్రయత్నములు జరుగుచున్నవి.

ఇంతలో కీర్తిశేషులయిన శ్రీ గామాప్రగడ వేంకటాద్రిమయ్యగారి ఛాయాపటమును వారిమిత్రులు, తయారుచేయించి గ్రంథాలయమున కొసంగిరి. వారిమరణదినమున దానినిఁ దెలు

చుటకై ౧౯౨౨వ జూను ౧౮-౧౯ తేదిని హైకోర్టువకీలు మ. రా. శ్రీ గంటి లక్ష్మన్న పంతులుగారి యాధిపత్యముక్రింద, నొక సభ గావింపఁబడెను. అందు అధ్యక్షులు వేంకటాద్రియయ్యగారి ఛాయాపటమును గ్రంథాలయభవనమునందు వెల్లడిజేసిరి.

(3) కార్యనిర్వాహక సంఘము.

ఈ సంవత్సర మిరువదినాలుగు కార్యనిర్వాహక సంఘసభలు సమావేశమయియుండెను. కార్యనిర్వాహణము దీర్ఘచుటయేగాక, నీ సంఘమువారు గ్రంథాలయాభిమానులగు శ్రీయుత రామాప్రగడ వెంకటరామయ్యగారి యకాలమరణమునుగూర్చియు, శ్రీలోకమాన్య బాలగంగాధరతిలక మహాశయుని నిర్యాణమునుగూర్చియు, శతావధానిదివాకర్ల తిరుపతిశాస్త్రిగారి యకాలమరణమును గూర్చియు, తమవిషాదమును వెలిబుచ్చుచు, తీర్మానములఁ గావించి, యాతీర్మానములను శ్రీవారల కుటుంబములకుఁ బంపి, తమకుఁగల సానుభూతిని వెల్లడి చేసికొనిరి.

(4) పురపాలక సంఘమువారి సహాయము.

గ్రంథాలయమునకీ యూరిపురపాలకసంఘమువారు 1918 సంవత్సరమునందురు 100-ల విరాళమును నొసఁగియుండ, 1919, వ సంవత్సరమందు గూడ, కడచిన సంవత్సరమందువలెగాక నధికముగ నీయవలసినదని కోరుచు, నందులకుదాహరణముగ, వేలూరు, కాకినాడ మున్నగుపట్టణముల

లందలి పురపాలకసంఘము లాస్థలములందలి గ్రంథాలయములకెక్కుడు విరాళముల నొసంగుచున్నవనియుఁ దెలిపియుంటిమి. కాని మాపురపాలకసంఘమువారు రు 100-ల కన్న నెక్కుడు నీయజాలమనిరి. 100 లకే తీర్మానించి ప్రభుత్వమువారికి దెలిపియుండిరి. అప్పుడుగూడ ప్రభుత్వమువారు పురపాలకసంఘము వారొసంగఁదలచిన విరాళమును నిరాకరించిరి. అందువలన చెన్నపురి శాసననిర్మాణసభయందు దేశభక్త మ॥ రా॥ శ్రీ, కొండా వేంకటప్పయ్యగారు ప్రభుత్వము వారిని యీవిరాళమునుగూర్చి ప్రశ్నింపగా ప్రభుత్వము వారీ విషయమై యాలోచించి చివరకు మాపుర పాలకసంఘము వారు తిరిగి విరాళము నొసఁగుట కనుమతించిరి. ప్రభుత్వమువారనుమతించుటచేత పురపాలక సంఘమువారు గడచిన సంవత్సరమున కీయవలసిన నూరు రూపాయలును, యీసంవత్సరమున కీయవలసిననూరురూపాయలను క్రమముగా నొసంగియుండిరి. ఈ మొత్తము రెండువందల రూపాయలును భవననిర్మాణనిధికై రాజమహేంద్రవర సహకార సంఘమునద్ద నుంచఁబడినది. 1920-1921 సంవత్సరమునకు తిరిగి నయుదువందలరూప్యములు విరాళము నొసఁగవలసినదని పురపాలకసంఘమును మేముకోరగా, వారందుల కనుమతించి, తమ తీర్మానమును ప్రభుత్వమువారికి దెలియఁజేసి యుండిరి. ప్రభుత్వము వారుగూడ దీనికంగీకరించినందున నావిరాళమును నతిశీఘ్రకాలమున గ్రంథాలయము బడయుగలదను సంతోషవార్త విన్నవించుకొనుచున్నారము.

జిల్లాబోర్డువారు గ్రంథాలయమునకు క్రిందటి వర్షము స్వల్పమగు ఏబదిరూప్యముల మొత్తమును మాత్రమే నొసంగియుండి నీయేడు వదికూడ నివ్వజాలమనియు, పురపాలక సంఘమువారినే యడుగవలసినదనియుఁ దెలియజేసి ప్రజాహిత సేవ చేయుచున్న నీగ్రంథాలయమునకు నిరుత్సాహమును గలుగ జేసిరి. ఈ జిల్లాబోర్డువారే కాకినాడ పురమందు గల శ్రీకృష్ణరాయ పుస్తకభాండాగారమునకు వార్షికము క్రింద మూడువందల రూప్యముల నొసంగినుండుట వారికి గల పక్షపాతము వెల్లడిచేసికొనుచున్నారు. పురపాలక సంఘమువారిని కోరినట్లు, మాతాలూకా బోర్డువారినిగూడ, నిరాశయు నేమయిన నేటేట నొసంగవలసినదని యడుగగా యింతవఱకును వారేమికారణముననో మూకీభావమును వహించియున్నారు. ఇతరపట్టణముల యందు జిల్లా, స్థానిక సంఘముల వారు గ్రంథాలయములకు విశేషప్రోత్సాహము గలుగఁజేయుచు ధనము నిచ్చుచుండ, మాజిల్లాయందు నట్టి నాసినలన మాగ్రంథాలయమునకు కేవిధమయిన ద్రవ్యసహాయము లభింపకపోవుట చాలసంతాపకరముగానున్నది.

(౪) నానాస్థానిక ప్రభుత్వములవారి సహాయము

గ్రంథాలయమునకు 1920 అక్టోబరు మాసమునుండి చెన్నరాష్ట్రప్రభుత్వమువారు, సామ్రాజ్యప్రభుత్వమువారు, అస్సాము, బెంగాలు, బర్మా బీహారు, పంజాబు, పశ్చిమోత్త

ర పరగణాలు; మధ్యమాగాణములు మున్నగు స్థానిక ప్రభుత్వములవారు వారి ప్రభుత్వశాఖలకు సంబంధించిన గ్రంథములు, నివేదికలు మొదలగు వానిని పత్రికాధిపతుల కుచితముగ నొసంగురీతిని మాకును నొసంగుచున్నారు. కావున యా ప్రభుత్వముల వారికి మాకృతజ్ఞతను దెలుపుకొనుచున్నాము. ఈగ్రంథాలయమున కాయాప్రభుత్వముల వారికడనుండి నేటివఱకు వచ్చుచున్న గ్రంథములు మొదలగువాని పట్టిక ప్రత్యేకముగా నొసంగియున్నాము.

వీరుగాక బర్మింగుహాము విశ్వవిద్యాలయమువారు 1920 21 సంవత్సరము క్యాలండరును మాకుచితముగఁ బంపియున్నారు.

మఱియు, అమెరికాఖండమందలి, బోస్టను నగరమందుగల museum of fine Arts సంఘము

వారుగూడ తమచే ప్రకటింపబడుచున్న బుల్లెటిను (50 సెంట్లు చందాగల) నుచితముగ నంపుచున్నారు. ఇయ్యది రెండుమాసముల కొకతూరి ప్రచురింపఁబడుచుండును. వీరుగాక పూనానగరమందలి Bhandhar Oriental Research Institute వారును,

పుదిచ్చేరి నగరమందలి

Historique of L' Indi Francaise సొసైటీవారు

తమచే ప్రచురింపఁబడు గ్రంథములను నివేదికములను మున్నగు వాటిని నుచితముగ నొసంగుచున్నారని దెలుపుట కెంతయు సంతసించుచున్నారము.

వీరుగాక పుదుచ్చేరినుండి

1. ఫ్రెంచి విశ్వవిద్యాలయ పండితులగు మూసా ద్యూబ్రియలుగారును, 2. బొంబాయి, ఎల్ఫిన్‌స్టను కళాశాలా పండితులగురాభిర్టు జిన్నురుమను, "దొరగారును" ఆసీబిసం టుదొరసాహెబుగారు తమ గ్రంథములను నుచితము నొసంగుచున్నారు వీరలందఱకు మేము ఎంతయు కృతజ్ఞులము.

గ్రంథాలయ సమ్మేళనమయిన నాటగోలె, కార్యనిర్వహణభారమమితముగనుండుచుండుటచే కార్యదర్శులకు దోడుగ, శ్రీయుత అడవి శంకరరావుగారును, శ్రీయుత కోరుకొండ లింగమూర్తిగారు బనిచేయుచు, విశేషమగు సాహాయ్యమునుగావించి, మా కృతజ్ఞులకుఁ బాత్రులయిరి.

తాళపత్రగ్రంథములు.

ఈ గ్రంథాలయమునందలి తాళపత్రగ్రంథములకు గ్రంథనామావళిఅకారాదిక్రమముగ తయారుచేసిన మ॥ రా॥ గా॥ శ్రీ॥ చిలుకూరి నారాయణరావు పంతులుగారికి కృతజ్ఞత దెలుపుకొనుచున్నాము. కాని, యీగ్రంథములనుసరియగునందుబాటులోనుంచి భద్రపఱచుటకును పాఠకవర్గమునకందుబాటులో నుంచుటకును దగినయుపకరణములు లేకపోవుట గొప్ప లోపముగనున్నది.

ఆదాయవ్యయములపట్టిక.

౧, అన 1919 సం॥ నవంబరు 1వ తేది మొదలు 1920

సం॥ ౨౦ జూను 30 వ తేది వరకు శ్రీగౌతమీ గ్రంథాలయముయొక్క ఆదాయవ్యయములు సరిచూడబడిన వివరము.

ఆదాయము.	రు	అ	పై
౧ సర్వజనపుస్తకభాండాగారముయొక్క నిల్వ	66	15	2
౨ వసురాయపుస్తకభాండాగారముయొక్క నిల్వ	41	3	10
3 చందాలు	699	0	0
౪ గ్రంథనామావళి అమ్మకం	27	4	0
౫ విరాళములు	131	8	9
౬ పుస్తకముల అమ్మకం	89	15	6
౭ పాతవార్తాపత్రికల అమ్మకంబాపతు	9	2	0
౮ పోస్టుఖర్చులు ముజరా	0	10	9
౯ ప్రవేశరుసుములు	17	8	0
	1033	4	0

వ్యయము.	రు	అ	పై
౧ జీతములు అద్దె	367	0	0
౨ చిల్లరి ఖర్చులు	140	15	3
3 పుస్తకములు ఖరీదు	61	6	6
౪ వార్తాపత్రికలు	62	0	0
౫ బైండింగు	80	13	6
౬ తపాలా ఖర్చులు	2	15	9
౭ ఆచంట రంగయ్యగారికి ఋణము తీర్మానముక్రింద	157	8	0
మొత్తం	872	11	0
నిల్వ	160	9	0
	1033	4	0

పైన ఉదహరింపఁబడిన ప్రకారము రు 160—9—0 అక్షరాల ఒక

వంద అరువది రూపాయీల తొమ్మిది అణాలు నిల్వ వున్నదని ధృవపఱచుచున్నాను.

రాజమహేంద్రివరం, (సంతకము) కోట దేవప్పసెట్టి,

20—3—1921. ఆడిటరు.

౨. అన 1920 జూలయి 1వ తేది మొదలు 1921 జూను 30 ఆఖరువరకు శ్రీగౌతమీగ్రంథాలయము యొక్క ఆదాయవ్యయములు సరిచూడఁబడిన వివరము—

ఆ దా య ము.

		రు.	అ.	పై.
1	సంకత్సర ప్రారంభమున నిల్వ నగదు	160	9	.
2	చందాలు	1093	3	6
3	గ్రంథనామావళి	0	12	0
4	ఆవేశరుసుము	51	12	0
5	విరాళములు	335	9	4
6	పుస్తకముల అమ్మకం	8	4	0
7	వార్తాపత్రికల అమ్మకం	11	5	6
8	వడ్డీబాపతు	21	0	0
9	బిల్డింగు ఫండు.	717	1	3
	మొత్తం	2399	8	7

వ్య య ము.

		రు.	అ	పై.
	జీతములు అద్దె	729	14	9
	చిల్లరఖర్చులు	281	13	6
	పుస్తకములు ఖర్చు	114	7	3

4	వార్తాపత్రికలు	119	15	0
5	అచ్చుపనులు	89	6	0
6	బైడింగు	83	12	
7	తపాలఖర్చు	33	11	6
8	కర్రసామాలు	15	0	0
9	కోఆపరేటివు బ్యాంకులో డిపోజిట్టు	900	0	0
10	సంవత్సరాదినిల్వ	31	7	7
		2399	8	7

శ్రీగౌతమీగ్రంథాలయముయొక్క లెఖలునాచే తనిఖీచేయబడి వ్యయాదాయములు తీర్చిన లెఖసరియైనదని దృఢపఱచడమైనది.

27-7-21. (సంతకము,) విజ్జపు లింగయ్య.

Income tax Accountant,
Rajahmundry

—* భాండాగారాభివృద్ధిని సూచించుపట్టిక.* —

	విషయము.	1919 సం॥	1920-1921 సం॥	న్నర
1	సభ్యులు.	347		300
	స్త్రీలు			29
	పురుషులు		280	280
2	చదువరులు సగటున	50 దినమునకు	50	75
3	*సంస్కృతాంధ్రగంథములు.	8122	5193 + 1606=7799	
3	*ఆంగ్లేయగ్రంథములు	3046		3381
5	ఫ్రెంచిభాషాగ్రంథములు			8
6.	జర్మను భాషాగ్రంథములు			1
7	హిందీభాషాగ్రంథములు			20
8	తాళపత్రములు	252		

---

*రెండుప్రతులున్న పుస్తకములు గూడ కలుపుకొనిన నీసంఖ్య.

గ్రంథాలయములు రెండును సమ్మేళనమయినతరువాత గౌతమీ గ్రంథాలయమును సందర్శించి తమ యమూల్యాభిప్రాయములనొసంగిన మహనీయుల నామముల నీక్రింద దెలుపుచున్నారము.

మ. రా. శ్రీ. 1 దివానుబహదూర్ మోచర్ల రామచంద్రరావుపంతులుగారు. బియే, బియల్.

,, 2 కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఎమ్ ఏ.

,, 3 కే. వీరరాఘవాచారిగారు, మాక్మిలను కంపెనివారి ఎడ్యుకేషనలు అడ్వైజరు.

,, 4 సి. రా. కృష్ణమాచార్లు, Asst. Epigraphist

,, 5 హెచ్. కృష్ణశాస్త్రిగారు, రావుసాహేబు Govt. of India Epigraphist

,, 6 మహమ్మదు హుమయూను సాహేబుగారు, బి. ఎ.

,, గా॥ 7 జయంతి రామయ్యపంతులుగారు బియే. బియల్.

,, కీ॥ శే॥ 8 పురాణం నాగభూషణంగారు యమ్ ఏ. బియల్.

,, 9 ప్రో. పట్టాభి సీతారామయ్యగారు,

,, 10 తేకుమళ్ల రాజగోపాలరావుగారు, బి.యే.ఎం.ఆర్.ఎ.యస్.

,, 11 దుగ్గిరాల వేంకట సూర్యప్రకాశరావుగారు, బి. యే,

,, 12 అయ్యంకి వేంకట రమణయ్యగారు.

,, 13 రాజా శ్రీ విక్రమదేవవర్మగారు.

విరాళములు.

ఈసంవత్సరము గోదావరీ పుష్కరసందర్భమున గ్రంథాలయమునకు విరాళములు వసూలు చేయ తలంచుకొని కార్యనిర్వాహకసంఘమువారు నీక్రింది పేర్కొనబడినవారిని నొక యుపసంఘముగ నేర్పాటు గావించి ప్రయత్నములు సలిపిరి.

ఉపసంఘమువారి పేర్లు

1 మ. రా. శ్రీ కోరుకొండ లింగమూర్తిగారు.

2 ,, అద్దంకి సత్యనారాయణశర్మగారు.

3 ,, నాళం కృష్ణారావుగారు.

4 ,, అడవి శంకరరావుగారు.

5 ,, భావరాజు వేంకట కృష్ణరావుగారు.

6 ,, దంగేటి నారాయణస్వామిగారు.

7 ,, పాలగుమ్మి సాంబమూర్తిగారు.

ఈ యుపసంఘమువారా పర్వదినములలో తీర్థస్థానములను యిండ్లదగ్గఱను స్నానఘట్టములకడను పుష్కరగ్రామమువద్దను సందర్శించి విరాళములను వసూలుచేసియుండిరి. ఈయుపసంఘమువారికి శ్రీయుత అయ్యగారి బాపిరాజుగారు సం, కొల్లేపర రెడ్డియ్యగారు, నాళం భీమరాజుగారు, సహాయులై తమకు గౌతమీగ్రంథాలయము యెడలగల ప్రేమాతిశయములను వెల్లడించియుండిరి. వారొనర్చిన సేవకు గ్రంథాలయమువారు కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నారు. వీరుగాక, యీనగరవర్తకులలో కొందఱు యువకులు గ్రంథాలయాభ్యుదయాభివృద్ధి నభిలషించి విశేషధనసంపాదనము గావించియుండిరి. వీరికికూడ మా కృతజ్ఞతను వందనపూర్వకముగ దెలుపుకొనుచున్నారము. ఈసందర్భమున మరియొక విషయము నొకటి చెప్పుట కుత్సాహపడుచున్నారము. మానగరమందలి వైశ్యనారీమణులు కొందఱు మా గ్రంథాలయమునందు విశేష[illegible] గలిగి మాభిక్షాపాత్రములను తమయిండ్లకడ నుంచు

కొని సమబంధుమిత్రులచేత కానుకలర్పింపఁజేసిరి. ఈవిషయ మెంతయు శ్లాఘాపాత్రము. ఈపుష్కరసమయమున వసూలయిన మొత్తము రు.౨౧౨—౧—3, ఇందు ఏడువందల రూప్యములను కార్యనిర్వాహకవర్గమువారు భవననిర్మాణనిధికై రాజమహేంద్రినగర సహకారసంఘ నిధియందు భద్రపఱచుటకు తీర్మానించిరి.

పుష్కరసమయమున విశేషమొత్తముల నొసంగిన దాతల నామములను వారొసంగిన దానములను నీక్రింద దెలిపియుంటిమి.

	నామము.	విరాళము.
1	మోతే గంగరాజుగారు, జమీందారు, ఏలూరు.	రు 25
2	మోతే వేంకటరత్నముగారు, ,,	40
3	మోతే రామమ్మగారు, ,,	20
4	ఇందుపూడి నరసింహముగారు, బరహంపురం.	20
5	ముత్తా శేషమ్మగారు, రాజమండ్రి.	10
6	మోతే వెంకన్నగారు, ఏలూరు.	10
7	మోతే నారాయణరావుగారు, ఏలూరు.	10
8	నాళం వెంకటరత్నముగారు, రాజమండ్రి.	10
9	ధారా సూర్యప్రకాశలింగముగారు, విజయనగరము.	10
10	పేర్ల అన్నపూర్ణమ్మగారు, ,,	20
11	శ్రీ బి. సన్ కోట జమీందారుగారు,	40
12	ఏ. వి. భానోజీరావుగారు, విశాఖపట్టణము.	10
13	బలభద్ర రామకృష్ణయ్యగారు, ఏలూరు.	10
14	పులవర్తి లక్ష్మణస్వామిగారు.	10
		245

ఈసంవత్సరము గ్రంథాలయమునకు వివాహ కట్నముల నొసంగిన దాతల నామములు.

1	మ. రా. శ్రీ	కాకి అచ్చిరాజుగారు	రు 15	0	0
2	,,	యలమర్తి కృష్ణమూర్తిగారు	15	0	0
3	,,	పెంజర్ల రామయ్యగారు	15	0	0
4	,,	ముత్యాల వెంకటరత్నంగారు	20	0	0
5	,,	ఆనెం మల్లయ్యగారు	10	0	0
6	,,	నాళం లక్ష్మీకాంతంగారు	10	0	0
7	,,	ఉడత్తు చలమయ్యగారు	10	0	0
8	,,	వంకాయల చిన్నమ్మగారు	10	0	0
9	,,	నాళం లక్ష్మీకాంతముగారు	5	0	0
10	,,	• నాళం కృష్ణరావుగారి మానవసేవ గ్రంథమాల యమ్మకం బాపతు.	50	0	0
		వెరశి	రు 160	0	0

గ్రంథాలయమునకు నుచితముగ గ్రంథముల నొసంగిన దాతలకు కృతజ్ఞతాభివందనములు దెలుపుకొనుచు వారినామముల నీక్రింద వివరించితిమి.

	నామము.	గ్రంథముల సంఖ్య.	మూల్యము రు	అ	పై
౧	ధార్వాడ రామమోహనరావుగారు	38	19	0	0
౨	కొండేపూడి లక్ష్మీనారాయణగారు	113	25	0	0
3	డా. కృష్ణమూర్తిగారు యమ్.ఏ.బి.యల్	71	5	0	0

నామము.	గ్రంథముల సంఖ్య.	మూల్యము.		
౪ కాకి బ్రహ్మయ్య అండ్ సన్సువారు	12	20	0	0
౫ గోపరాజు సూర్యనారాయణమూర్తిగారు	21	19	0	0
౬ కాశీభట్ల కృష్ణరామశాస్త్రిగారు	3	1	0	0
౭ ఏ. పి. రామారావుగారు	1	1	0	0
౮ మోచర్ల హనుమంతరావుగారు	3	2	0	0
౯ రాళ్ళపల్లి వెంకటరామారావుగారు	2	3	0	0
౧౦ నాళం రాజారావుగారు	21	13	0	0
౧౧ వాడ్రేవు వెంకట సత్యనారాయణగారు	1	2	0	0
౧౨ కోమండూరి వేంకటాచారిగారు	2	2	0	0
౧౩ మాదేటి సన్యాసయ్యగారు	3	1	0	0
౧౪ కంటెద్దు అమ్మిరాజుగారు	3	2	0	0
౧౫ నాళం కృష్ణారావుగారు	26	17	0	0
౧౬ రేకపల్లి విశ్వనాథంగారు	2	2	8	0
౧౭ మహంకాళి సుబ్రహ్మణ్యముగారు	42	16	0	0
౧౮ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారు	1	2	0	0
౧౯ ఉపాధ్యాయుల సత్యనారాయణగారు	8	1	0	7
౨౦ మైలవరపు సోమసుందరరావుగారు	2	1	0	0
౨౧ కే. వి. సోమయాజులుగారు	2	1	8	0
౨౨ శ్రీరాజా పల్లపురాజు మీర్జా అచ్యుతరామరాజుగారు	2	1	0	0
౨౩ కాళ్ళకూరి హనుమంతరావు పంతులుగారు	2	1	0	0
౨౪ ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయమువారు	2	1	0	0
౨౫ పామర్తి సూర్యప్రకాశశర్మగారు	1	1	0	0
౨౬ యెర్రారు బాబారాయుడుగారు	1	4	8	0
౨౭ శ్రీ కోటగిరి వేంకట కృష్ణారావు బహద్దరుగారు	6	2	0	0
౨౮ హరి సుబ్బారావుగారు	8	4	0	0

నామము.	గ్రంథముల సంఖ్య.	మూల్యము.		
౨౯ వాడ్రేవు సత్యనారాయణగారు	4	2	0	0
౩౦ కనుపర్తి శ్రీరాములుగారు	1	1	0	0
౩౧ మాకేటి వీరభద్రరావుగారు	62	8	0	0
౩౨ కారుమూరి వీరభద్రస్వామిగారు	5	3	0	0
౩౩ నాగులపాటి వెంకట సుబ్బారాయుడుగారు	1	2	0	0
౩౪ మిక్కా వెంకటలింగంగారు	2	2	0	0
౩౫ చిలకమర్తి వేంకట కృష్ణమాచార్యులుగారు	2	2	0	0
౩౬ పో. వృషీకేశశర్మగారు	2	4	0	0
౩౭ వేలూరి జగన్నాథంగారు	1	2	0	0
౩౮ భండార్కర్ ప్రాచ్యపరిశోధనసంఘమువారు	3	15	0	0
౩౯ జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు	4	2	0	0
౪౦ శ్రీ రాజా విక్రమదేవవర్మగారు	8	1	0	0
౪౧ పావులూరి సూరన్నగారు	4	4	0	0
౪౨ సాగి సత్యనారాయణగారు	3	2	0	0
౪౩ పులిపాక లక్ష్మణమూర్తిగారు	120	6	0	0

వార్తాపత్రికలు.

ఆంధ్రవార్తాపత్రికలు.

దినపత్రికలు.

1. ఆంధ్రపత్రిక.

వారపత్రికలు.

2. ఆంధ్రపత్రిక.
3. కృష్ణాపత్రిక.
4. హితకారిణి.
5. ధర్మసాధని.
6. గోదావరిపత్రిక.
7. సుదర్శిని.
8. ఆంధ్రప్రకాశిక.

మాసపత్రికలు.

9. సాహితి.
10. కల్పలత.

11. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.
12. ప్రకృతి.
13. బ్రాహ్మధర్మప్రకాశిక.
14. అభినవసరస్వతి.
15. భారతమాత.
16. ఉపాధ్యాయబోధిని.
17. దేశాభిమాని.
18. నవ్వులమూట.

Dailies.

1. The Hindu
2. The Justice

Weeklies.

3. Young India
4. Indian Social Reformer
5. Industry
6. Janmabhumi
7. The A. B. Patrika
8. The Maharatta

Monthlies.

9. The Modern Review
10. The Theosophist
11. The Progress
12. The United Provinces
13. Indian Trade Journal

—* గ్రంథనామావళి. *—

ఇదివఱకు ముద్రితమైన గ్రంథనామావళి ప్రతు లీ సంవత్సరాదినే ఖర్చుపడిపోవుట తటస్థించెను. గ్రంథాలయములు రెండును సమ్మేళనమయినతరువాత గ్రంథముల సంఖ్య పెరుగుటచేతను, దాతలనేకులు తమగ్రంథముల నుచితముగ నిచ్చుటచేతను, నానాస్థానప్రభుత్వములవారు తమనివేదికలను, ఉదారులగు నితరగ్రంథకర్తలు తమగ్రంథములనునుచితముగనిచ్చుటచేతను, యీసంవత్సరమున క్రొత్తపుస్తకములు కొన్ని గ్రంథాలయమునందు చేర్చుటచేతను, పుస్తకముల సంఖ్య యపరిమితముగఁ బెరిగిపోయి క్రొత్తగ్రంథనామావళిని తయారు చేయవలసిన యావశ్యకత త్వరలోఁ జూపట్టెను. అట్టిదాని నొకటిని తయారు చేయించి త్వరలో నచ్చు

వేయింపవలసియున్నది. గ్రంథాలయార్థికస్థితి తృప్తికరముగ లేకపోవుటచే నీకార్య మీసంవత్సర మాగిపోవలసివచ్చెను. ఈకార్యము నీసంవత్సరమైనను నెరవేర్పవలసిన భారము మనపైగలదు.

కృతజ్ఞత.

ఈ సందర్భమున మా గ్రంథాలయమున కత్యంత సహాయముచేసియుండిన యితరవారలకు మా కృతజ్ఞతఁ దెలుపవలసిన యావశ్యకత మాపైఁగలదు. గ్రంథాలయభవనము నలంకరించుటకై లోకమాన్య బాలగంగాధర తిలక మహాశయుని యొక్కయు, కవిసార్వభౌమ రవీంద్రనాథ ఠాకూరు మహాశయునియొక్కయు, పెద్ద ఛాయాపటముల నుచితముగ నొసంగినట్టి శ్రీయుత నేమలూరి నాగయ్యగారి కుమారుఁడగు తాతయ్యగారికిని, మహర్షి శ్రీవివేకానందస్వామియొక్క ఛాయాపటము నుచితముగ నిచ్చియుండిన శ్రీయుత ను॥ ప్రభాకరరావుగారికిని, కీర్తిశేషులయిన రామాప్రగడ వేంకటరామయ్యగారి ఛాయాపటమును బ్రోమైడు ఎన్లార్జిమెంటుచే దీయించి యొసంగినవారి మిత్రులకు మా కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము.

ఇంతియగాక, నలువదిరూప్యముల విలువగల అద్దముల బీరువా నొకదానిని గ్రంథాలయమునకు ధర్మముచేసిన

యేలూరు పురవాస్తవ్యులగు శ్రీయుత మోతే వేంకటరత్నము శ్రేష్ఠిగారికి నీసందర్భమున మాకుగల కృతజ్ఞతను వెలిబుచ్చుకొనుచున్నాము. శ్రీవారి నామాక్షరము లాబీరువాపై వ్రాయించియుంటిమి.

గ్రంథాలయముయొక్క యీసంవత్సరపు ఆదాయ వ్యయ లెఖ్ఖలను సరిచూచి మిక్కిలి శ్రమకోర్చి ఆదాయ వ్యయపట్టికను దయారుచేసిన ఇన్‌కమ్‌టాక్సు అక్కౌంటెంటుగారగు శ్రీయుత పిడ్జపు లింగయ్యగారికిని, గత అర్ధసంవత్సరపు లెఖ్ఖలను సరిచూచి యాదాయవ్యయపట్టికను దయారుచేసిన శ్రీయుత కోట దేవప్ప శెట్టిగారికిని, శ్రీవారలకు గ్రంథాలయముపై గల యభిమానమునకై యభినందించుచు మా కృతజ్ఞతను దెలిపికొనుచున్నాము.

ఉ ప సం హా ర ము.

ఇంతవఱకు గ్రంథాలయజీవితమునందు నిరువదియొకటవయేడు జయప్రదముగ గడచినది. గడచిన సంవత్సరముతో బోల్చిచూడ రానున్న సంవత్సరపు శుభసూచన లిప్పుడే గాననగుచున్నవి. అయినను గ్రంథాలయ కార్యనిర్వహణమునందు లోపములు లేకపోలేదు. ఈసంవత్సరమునందు మా యనుభవము మున్ముందు కార్యభారము వహింపనున్న గ్రంథాలయ నిర్వాహకులకు మార్గదర్శకముగ నుండకపోదు. ఈగ్రంథాలయమునకు సకలాంధ్రదేశమునందును నన్నివిధముల నాగ్ర

స్థానమును గల్పించి జ్ఞాన, విద్యావిషయములకు కేంద్రస్థానము చేయుట మా యాశయము. మా యాశయములను జయప్రదముగ కొనసాగించుటకై మా పురవాసులయొక్కయేగాక, యాంధ్రదేశమునందలి ధార్మికులయొక్కయు, నుదారచిత్తుల యొక్కయు, సహాయ మావశ్యకముగనున్నది. ఏతత్సహాయమునకే మాంధ్రలోకమువంక నిరీక్షించుచున్నాము. ఈగ్రంథాలయ మచిరకాలముననే గౌతమీతీరమున ప్రాచీన విద్యా సాంప్రదాయానుసారముగ చిత్రకళాశోభితమగు సౌధము నాశ్రయించి యత్యంత వైభవముతో రాణ్మహేంద్రవరమునకేగాక సకలాంధ్రదేశమునకును, ఆంధ్రవిజ్ఞానమునకును, కేంద్రస్థానమై దిగంతవిశ్రాంతమైన యశస్సుంబడసి యాచంద్రతారార్కము వెలసియుండుగాక యని సర్వేశ్వరుని ప్రార్థించుచున్నాము.

ఓం శాంతిః ఓం శాంతిః.

ఇట్లు విన్నవించువిధేయులు,
భావరాజు వేంకటకృష్ణారావు.
నాళం కృష్ణారావు.
అద్దంకి సత్యనారాయణశర్మ.
కార్యదర్శులు.

అనుబంధము.

---

౧ ఇండియా ప్రభుత్వమువారు :—

1 ఆర్కియాలాజికలు, ఎపిగ్రాఫికలు రిపోర్టులు.

2 ఎపిగ్రాఫికాఇండికా, ఎపిగ్రాఫికా ఇండో మాస్లమికా.

3 స్టాటిస్టిక్సుడిపార్టుమెంటువారి రిపోర్టులన్నియును.

4 రివిన్యూ వ్యవసాయశాఖలవారి రిపోర్టులు.

5 హోము డిపార్టుమెంటువారి నివేదికలువగైరా: శాసనసభలు.

6 కమర్షియలు యింటలిజెన్సు శాఖవారి నివేదికలువగైరా.

7 అటవీశాఖవారి రిపోర్టులు.

8 మాపురికార్డు అండు యిన్ఫ్యూ ఆఫీసువారి నివేదికలు మాపులువగైరా.

9 డైరక్టరు జనరలు ఆఫ్ అబ్జర్వేటరీశాఖవారి ప్రచురణములు.

౨ మద్రాసు ప్రభుత్వమువారు :—

1 శాసనసభలచర్యలు, ఎడిటర్సు టేబిలు. పేపర్సు

2 ప్రచురణశాఖవారి ప్రచురణములు.

3 ఆర్కియాలాజికలు డిపార్టిమెంటువారి నివేదికలు, ఎపిగ్రాఫికలు డిపార్టుమెంటువారి రిపోర్టులు, ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమువారి ప్రచురణములు.

4 పరిశ్రామికశాఖవారి ప్రచురణములు, నివేదికలు.

5 గవర్నమెంటు మ్యూజియమువారి ప్రచురణములు.

6 మెడ్రాసు డెయిరి వెదరుచార్టు.

3 బెంగాలు ప్రభుత్వమువారు:—

1 అగ్రికల్చరలు శాఖవారి నివేదిక.

2 కోఆపరేటీవు సంఘములవారి నివేదిక.

3 మత్స్యశాఖవారి నివేదిక, బంగాలు, బీహారము, ఒరిస్సా.

4 పశువైద్యశాఖవారి నివేదిక.

5 రాయలుబొటానికలు గార్డెన్సు.

6 ఎక్సైజుశాఖవారి నివేదిక.

7 విద్యాశాఖవారి నివేదిక.

8 లోకలుబోర్డులు.

9 శాసనసభాచర్యలు.

౪ బర్మా ప్రభుత్వమువారు :—

1 జనరలు అడ్మినిస్ట్రేషను.

2 ఆర్కియాలాజికలు శాఖవారి నివేదిక.

3 చిటగాంగ్‌కొండలజిల్లా అడ్మినిస్ట్రేషను రిపోర్టు.

4 షాను స్టేట్సురిపోర్టు.

5 కోఆపరేటీవు సంఘముల నివేదిక.

ఎక్సైజుశాఖ.

7 అటవీశాఖ.

8 ల్యాండు రికార్డు.

9 ల్యాండు రివిన్యూ.

10 సముద్రవాణిజ్యశాఖ.

11 న్యాయపరిపాలనము, సివిలుక్రిమినలుశాఖలు.

12 విద్యాశాఖ

13 శానిటరీశాఖ.

14 వ్యవసాయశాఖ.

15 ఎపిగ్రాఫికాబిర్మానికా.

౫ పంజాబు ప్రభుత్వమువారు :—

1 అడ్మినిస్ట్రేషను.

2 జిల్లాబోర్డులు.

3 మునిసిపాలిటీలు.

4 హిందూ బౌద్ధమతసంబంధములయిన ప్రాచీనవస్తుసముదాయము ఉత్తర సర్కిలు.

5 పబ్లికువర్క్సు డిపార్టుమెంటు.
6 ఇంగ్లీషు నుశాఖ.
7 విద్యాశాఖ.
8 న్యాయపరిపాలనము. (సివిలు, క్రిమినలు)
9 రిం న్యాయశాఖ.
10 కోర్టు ఆఫ్ వార్డ్సు.
11 కాల లు.
12 లాండ్సు రికార్డు.
13 శీజను పంటల రిపోర్టు
14 వాణిజ్యశాఖ.
15 వ్యవసాయం.
16 లారెన్సు గార్డెన్సు.
17 పాశ్గలు.
18 పరిశ్రామికశాఖ.
19 వైద్యశాలలు, శానిటరీశాఖ, టీకాలు.
20 అటవీశాఖ.
21 కోఆపరేటివు సంఘములు.
22 జాయింటుస్టాకు కంపెనీలు.
23 సెంట్రలు మ్యూజియము.

౬ అస్సాము ప్రభుత్వమువారు :—

1 అస్సాము గెజిట్టు.
2 మునిసిపాలిటీలు.
3 లోకలుబోర్డులు.
4 విద్యాశాఖ.
6 పిచ్చిఆసుపత్రిలు

7 తేయాకుపరిశ్రమలు.
8 విదేశవాణిజ్యము.
9 రైళ్ళమీదను, నీటిమీదను జరిగినవాణిజ్యము.
10 జనరలు అడ్మినిస్ట్రేషను.
11 ఇండియనుకంపెనీసుఆక్టు.
12 ఎక్సైజుఅడ్మినిస్ట్రేషను.
13 స్టాంపురిపోర్టు.
14 ఇన్కముటాక్సు.
15 అటవీశాఖ.
16 పంటలు.
17 జైళ్ళు
18 రిజస్ట్రేషను.

౭ మధ్యపరగణాలు :—

1 గెజట్టు.
2 రిజస్ట్రేషనుశాఖ.
3 ప్రాచీనశాసనములు.
4 రివిన్యూఅడ్మినిస్ట్రేషను వగైరా.
5 న్యాయశాఖ క్రిమినలు.
6 కోఆపరేటివు సంఘములు.
7 మునిసపలు సంఘములు.

౮ బీహారు, ఒరిస్సా ప్రభుత్వమువారు :—

1 ప్రచురణశాఖవారి కరపత్రములు.

౯ బొంబాయి ప్రభుత్వమువారు :—

1 ప్రచురణశాఖవారి కరపత్రములు.

౧౦ సంయుక్తరాష్ట్రములు :—

1 ప్రచురణశాఖవారి యింగ్లీషుకరపత్రములు.

శ్రీ విద్యానిలయముద్రాక్షరశాల:—రాజమండ్రి—1922.

END OF
TITLE